గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహిస్తాం : శ్రీధర్ బాబు

సిటీబ్యూరో, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌గా మార్చే లక్ష్యంతో రానున్న రోజుల్లో గ్లోబల్ ఏఐ సమ్మిట్‌ను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం గచ్చిబౌలి ఫైనాన్సియల్ డిస్ట్రిక్‌లోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్‌తో కలిసి పలు ఐటీ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశమై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెయింట్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, ఇన్ఫోసిస్‌కు చెందిన రఘు బొడ్డుపల్లి, గూగుల్‌కు చెందిన అరిజిత్ సర్కర్, టై హైదరాబాద్ ప్రతినిధి మురళి బుక్కపట్నం, టీసీఎస్ ప్రతినిధి వి.రాజన్న, హైసియా ప్రతినిధి ప్రశాంత్ నండూరి, నాస్కాం, ఎస్‌టీపీఐ, టీవీఎజీఎల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ డా.శ్రీధర్‌కు అవార్డు

సిటీబ్యూరో, జనవరి 9(నమస్తే తెలంగాణ): ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్‌గా సేవలు అందిస్తున్న డా.ఎస్.శ్రీధర్ కెమికల్ ఇంజినీర్లకు ఇచ్చే జుబిలియంట్ అవార్డుకు ఎంపికయ్యారు. 25 ఏళ్లుగా కెమికల్ పరిశోధన రంగాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయన 165కు పైగా పరిశోధన పత్రాలు, 17 ఇంటర్నేషనల్ పేటెంట్లను కలిగి ఉన్నారు.

కార్పొరేట్ యాడ్ ఏజెన్సీల అక్రమాలను అరికట్టాలి

ఖైరతాబాద్, జనవరి 9 : కార్పొరేట్ యాడ్ ఏజెన్సీల అక్రమాలను అడ్డుకోవాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జీవో నం.68 ప్రకారం 15 అడుగుల ఎత్తులో ఉండే ప్రకటనలకు అనుమతి ఇవ్వవద్దన్నారు. నగరంలో ట్రాఫిక్ అంబ్రెల్లాలు 650 ఉండాల్సి ఉండగా, 2,500పైగా ఉన్నాయన్నారు. విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. మిథున యాడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శోభారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యూపీఏ పేమెంట్‌కు ఆర్టీసీ మంగళం..?

- విధానం అమలు నిర్ణయంపై ఆర్టీసీ వెనక్కి..
- మహాలక్ష్మీ పథకం వల్ల ఆర్టీసీ బస్సులలో పెరిగిన ప్రయాణికుల రద్దీ.
- టిక్కెట్ కోసం యూపీఐ పేమెంట్ సాధ్యం కాదంటున్న ఆర్టీసీ అధికారులు
- కేవలం పుష్పక్, లహరి, ఇంద్రా వంటి ఏసీ బస్సులకే పరిమితం

సిటీబ్యూరో, జనవరి 9(నమస్తే తెలంగాణ): ఆర్టీసీ బస్సులలో టిక్కెట్ జారీ చేసే క్రమంలో తలెత్తే చిల్లర సమస్య ఇప్పట్లో తీరే అవకాశాలు కనిపించడం లేదు. ఆర్టీసీ బస్సులలో నిరంతరాయంగా చిల్లర సమస్యల కొనసాగుతూనే ఉంటుంది. బస్సులలో టిక్కెట్ జారీ క్రమంలో తలెత్తే చిల్లర సమస్య బారి నుంచి ఆర్టీసీ కండక్టర్లను, ప్రయాణికులను రక్షించాలన్న ఉద్దేశంతో తెరపైకి తీసుకువచ్చిన యూపీఐ పేమెంట్ (క్యాష్ లెస్ టిక్కెట్) విధానానికి ఆర్టీసీ అధికారులు మంగళం పాడినట్లుగా తెలుస్తుంది. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను ఆదుకోవడం, చిల్లర సమస్యలు తీర్చడం కోసం యూపీఐ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించారు. ఆర్టీసీ అధికారులు కూడా అందుకు సంబంధించి దాదాపు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి ఐటీమ్స్ యంత్రాలనూ కొనుగోలు చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పాటు మహాలక్ష్మీ పథకం అమలు నేపథ్యంలో ఆర్టీసీ బస్సులలో అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌తో పాటు నగరంలో మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు, ఆర్డినరీ బస్సులలో ప్రయాణికులు కిక్కిరిసి పోతున్నారు. దీంతో ఇందులో మహిళా ప్రయాణికులు 40 శాతం నుంచి దాదాపు 65 శాతం వరకు పెరిగారు. అయితే మహిళలకు జీరో టిక్కెట్ జారీ చేయడంతో పాటు ఇతరకు టిక్కెట్ ఇవ్వడంతోనే కండకర్లు చాలా బిజీగా ఉంటున్నారు. ఇలాంటి క్రమంలో యూపీఐ విధానం అమలు అనే అంశంపై అధికారులెవ్వరూ దృష్టి సారించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం గ్రేటర్ జోన్‌తో పాటు అన్ని జిల్లాలో పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చిన ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలయ్యేంత వరకు లేదా ఈ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ప్రత్యేక ఆంక్ష లు పెట్టేంత వరకు కూడా టిక్కెట్ జారీ కోసం యూపీఐ విధానం అమలు అనే ప్రస్తావన ఉండక పోవచన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఏసీ బస్సులకే పరిమితం..

ప్రస్తుతం లహరి, ఇంద్ర, రాజధాని, సూపర్ లగ్జరీ వంటి బస్సులతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్టు వరకు తిరిగే పుష్పక్ ఏసీ బస్సులల్లోనే అంటే పరిమితమైన బస్సుల్లోనే యూపీఐ ద్వారా నగదు రహితా లావాదేవీలు నిర్వహించి, టిక్కెట్ జారీ చేస్తున్నారు. ఆయా బస్సులలో మహాలక్ష్మీ పథకం అమలు కావడం లేదు. అంటే ఆ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించ లేదు. దీంతో ఆ బస్సులు ఎక్కిన మహిళా ప్రయాణికుల నుంచి ముక్కుపిండి టిక్కెట్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీంతో వాటిలో యూపీఐ విధానం అమలు పరుస్తున్నారు. యూపీఐ అమల పరుచడం కోసం ఐటిమ్స్ వంటి యంత్రాలు ఉపయోగిస్తున్నారు. ఈ యంత్రాలు వైఫై టెక్నాలజీలతో పని చేస్తుంది. కార్డు పేమెంట్‌తో పాటు యూపీఐ విధానం అందుబాటులో ఉంది. కాని ప్రయాణికులు అధిక సంఖ్యలో ఉండే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సులలో యూపీఐ విధానం ఉండబోదంటూ ఆర్టీసీకి చెందిన సీనియర్ అధికారులు స్పష్టం చేశారు. దీంతో అధిక ప్రయాణికులు ఉండే బస్సులలో చిల్లర సమస్యలు ఇక నుంచి కూడా యధావిధిగా కొనసాగుతాయని కండక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దళితబంధును 12లక్షలకు పెంచి ఇవ్వాలి

హిమాయత్‌నగర్, జనవరి 9 : దళిత బంధు పథకం నిధులను రూ.10లక్షల నుంచి రూ.12లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మఖ్దూం భవన్‌లో నిర్వహించిన సమావేశం నిర్వహించారు.

సీఎంకు శుభాకాంక్షలు..

జల మండలి ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వివిధ అంశాలపై సీఎంకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజశేఖర్, సెక్రటరీ ఎస్.హరిశంకర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనారాయణ, మేనేజర్ శ్రీహరి పాల్గొన్నారు.

– జూబ్లీహిల్స్, జనవరి 9

భిన్న భాషల ఐక్యత.. భారతదేశ విశిష్టత

శేరిలింగంపల్లి, జనవరి 9 : దేశంలోని భిన్న భాషల మధ్య ఐక్యతే భారతదేశ విశిష్టతని కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్, సిలికానాంధ్ర తెలుగు శాఖ అధ్యక్షులు అచార్య మృణాళిని అన్నారు. హెచ్‌సీయూ మానవీయ శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని హ్యూమానిటీస్ ఆడిటోరియంలో మంగళవారం ఏర్పాటుచేసిన భారతీయ భాషా దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డీన్ ఆచార్య వి.కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆచార్యులు దార్ల వేంకటేశ్వరరావు, భీమయ్యలతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తమిళనాడు ప్రభుత్వంతో.. రామ్‌రాజ్ కాటన్ ఎంఓయూ

జూబ్లీహిల్స్, జనవరి 9 : తమిళనాడు ప్రభుత్వం అందించే పారిశ్రామిక పెట్టుబడులతో వేలాదిమంది చేనేత కార్మికులకు ఉద్యోగావకాశాలు లభించడమే కాక పారిశ్రామిక ప్రగతిలో ఆ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తాయని రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకులు కేఆర్.నాగరాజన్ పేర్కొన్నారు. మంగళవారం తమిళనాడు ప్రభుత్వంతో రామ్‌రాజ్ కాటన్ చేనేత ప్రాసెసింగ్ కార్యక్రమాన్ని చేపట్టేందుకు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా ఐదేండ్లలో రూ.వెయ్యి కోట్ల పారిశ్రామిక పెట్టబడితో 5వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తమిళనాడు సీఎం స్టాలిన్‌కు రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకులు కేఆర్.నాగరాజన్ ఎంఓయూ పత్రాన్ని అందజేశారు.

సికింద్రాబాద్ రైల్ నిలయంలో రైల్వే మేనేజర్ సురేష్ బాబుతో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ఆర్‌యూబీల నిర్మాణాలు చేపట్టండి

మల్కాజిగిరి, జనవరి 9: మల్కాజిగిరి నియోజక వర్గంలోని రైల్వే గేట్ల (లెవల్ క్రాసింగ్) ఆర్‌యూబీలను నిర్మించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో రైల్వే మేనేజర్ సురేష్ బాబుకు మంగళవారం వినతి ప్రతం సమర్పించి ఎమ్మెల్యే మాట్లాడారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ గోపాల్, డీఈఈ సుదర్శన్, డీఈ రాంచందర్, వాటర్ వర్క్స్ ఈ దీపక్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా కిశోర్, మురుగేష్, నాయకులు అనిల్ కిశోర్, జీకే హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్టల్‌లోని విద్యార్థినులు తాము పురుగుల అన్నం తినలేమంటూ ఆందోళనకు దిగారు. లేడీస్ హాస్టల్ డైరెక్టర్ కళ్యాణ లక్ష్మిని తక్షణమే తొలగించాలంటూ డిమాండ్ చేశారు. అన్నంలో పురుగులు వస్తున్నాయని రెండు, మూడు నెలల నుంచి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. - ఉస్మానియా యూనివర్సిటీ

ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తాం : మంత్రి పొన్నం

హిమాయత్‌నగర్, జనవరి 9: రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోకుండా వారికి తగిన న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని మంగళవారం సోమాజిగూడలోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో సీపీఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, ఆటో యూనియన్ జేఏసీ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఆటో జేఏసీ నాయకులు నర్సింహారెడ్డి, సత్తిరెడ్డి, ఎంఏ.సలీం, మీర్జా రఫత్‌బేగ్, జంగయ్య, భిక్షపతి యాదవ్, ఎస్.అశోక్, ఆర్.మల్లేశ్‌లు ఉన్నారు.

పనిచేసినా పైసలివ్వకుండా దబాయింపు

సిటీబ్యూరో, జనవరి 9(నమస్తే తెలంగాణ): బంజారా హిల్స్ బీఎన్‌ఆర్ హిల్స్‌లో నివసించే విశ్రాంత పోలీసు అధికారి కె.నాగరాజుకు ఇంటి నిర్మాణ పనులను బి.వెంకటయ్య అనే కాంట్రాక్టరు పూర్తి చేశారు. మొత్తం 11లక్షల 70వేల వరకు పని అయ్యిందని, డబ్బులివ్వాలని సైట్ దగ్గరికి వెళితే.. డబ్బులు ఇవ్వమంటే తనపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయించి బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ విషయమై మంగళవారం ప్రజావాణిలో కాంట్రాక్టర్ వెంకటయ్య ఫిర్యాదు చేశారు. దయచేసి తనకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

GHMC
CP-GHMCHY
Edit

Dear B VENKATAIAH Garu,
Namaskaram!!
Telangana Chief Ministers Prajavani takes note of your grievance regarding REUESTING JUSTICE AND RELEASE THE BALANCE PAYMENT FOR THE WORK DONE. Your issue will be attended shortly by the Department concerned.
Ref ID : 12282023112602.

- Chief Minister Grievance Cell, Government of Telangana

స్వచ్ గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (బీఆర్ఎస్-కేవీ) ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, యూనియన్ అధ్యక్షుడు బండారి యాదగిరి, ప్రధాన కార్యదర్శి టి. నర్సింగ్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు జి. మొగిలయ్య, యూనియన్ నాయకులు రవీందర్, బి. నర్సింగ్ రావు, జి. రాజ్ కుమార్, జి. రాకేశ్ కుమార్, కృష్ణ, రాజలింగం, కే. కృష్ణ తదితరులు

– కవాడిగూడ, జనవరి 9

ప్రజావాణి దరఖాస్తుకు స్పందన

దివంగత కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం

సిటీబ్యూరో, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుకు స్పందించిన ప్రభుత్వం దివంగత కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం కల్పించింది. రాచకొండ కమిషనరేట్‌కు సంబంధించిన అంబర్‌పేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సొంగా శేఖర్ విధులు నిర్వహిస్తూ 2021, సెప్టెంబర్ 30న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన భార్య సత్యలత ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు కావడంతో ఆమెకు కారుణ్య నియామకంలో స్థానికత అడ్డొచ్చింది. ప్రజావాణిలో కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బాధితురాలు తన కుటుంబ దీన స్థితిని వివరించింది. స్పందించిన సీఎం ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర డీజీపీ, రాచకొండ సీపీలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాచకొండ సీపీ సుధీర్‌బాబు కమిషనరేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ నియామకపు ఉత్తర్వులను ఆమెకు మంగళశారం కమిషనరేట్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత శిబిరాలు

అమీర్‌పేట్, జనవరి 9 : అమీర్‌పేట్‌లోని ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అమీర్‌పేట్ మెట్రోస్టేషన్ ఆవరణలో ప్రతి సోమ, గురువారం సాయంత్రం 4 నుంచి 7 గంటలఉచిత కార్డియాక్ పరీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వికాస్ కడియాల తెలిపారు.

151మంది ఎంపిక

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 9 : ప్రతి విద్యార్థి తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి వైవీ గోపాల కృష్ణమూర్తి తెలిపారు. మండల పరిధి అంకుషాపూర్‌లోని ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా జరిగింది. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన 151మంది విద్యార్థినీ, విద్యార్థులు ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ ఎక్సెంచర్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైనా విద్యార్థులకు రూ.6.5 లక్షల వరకు వేతనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రెటర్ పద్మావతి, డైరెక్టర్ శ్రీనివాస్ రావు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రైవేట్ పరం చెయ్యొద్దు

సుల్తాన్‌బజార్, జనవరి 9 : దేశంలో ఎల్క్ట్రిసిటీ రంగాన్ని ప్రైవేట్ పరం చేస్తే చిరు వ్యాపారులు, వినియోగ దారులు, రైతులు తీవ్రంగా నష్టపోతారని ఎల్క్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి పీఎన్ చౌదరి అన్నారు. మంగళవారం సమావేశంలో ఈఈఎఫ్ఐ ఉపాధ్యక్షుడు సుభాష్ లాంబా, కోశాధికారి రాజేంద్రన్, కార్యదర్శి దీప, సభ్యులు సురేశ్ రాఠి, డి.సూరిబాబు, రాష్ట్ర అధ్యక్షుడు కె.ఈశ్వర్‌రావు, గోవర్ధన్, కుమారచారి, పాల్గొన్నారు.

ట్రెసా నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి, సంఘం ప్రతినిధులు

ట్రెసా క్యాలెండర్ ఆవిష్కరించిన పొంగులేటి

కుత్బుల్లాపూర్, జనవరి 9 : తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర కీలకమని రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొంపల్లిలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ ఉద్యోగుల కృతజ్ఞత సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సేవలకు అంతరాయం ఏర్పడిందని, రెవెన్యూ శాఖకు తమ ప్రభుత్వ హయాంలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రమోహన్, శివశంకర్, నారాయణరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు పడిగెల రాజ్‌కుమార్, ఎండీ రియాజుద్దీన్, కోశాధికారి బి.వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు సీఎల్‌బీ శాస్త్రీ, బానాల రాంరెడ్డి, నిరంజన్‌రావు, ఎండీ అన్వర్, మాధవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సిల్వర్ ఓక్స్ చిత్ర ప్రదర్శన

మాదాపూర్, జనవరి 9: విద్యార్థుల చేతుల మీదుగా జాలు వారిన పలు చిత్రాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో సిల్వర్ ఓక్స్ స్కూల్ ఆధ్వర్యంలో సమీకృత కార్యక్రమం పేరిట మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వేసిన పెయింటింగులను ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శించారు. ఊన్ స్టూడియో ఫౌండర్, డైరెక్టర్ వైదికా రావు కాట్రగడ్డ ఈ కార్యక్రమానికి విచ్చేసి పాఠశాలు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సందర్శించారు. ఈ నెల 10వ తేదీ వరకు కొనసాగనున్న ప్రదర్శనలో 190 మంది విద్యార్థుల చేతి నుంచి జాలు వారిన చిత్ర కళాకృతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ ఓక్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు వేసిన కళాకృతులను సందర్శిస్తున్న పలువురు

వార్షిక సర్వే పారిశ్రామిక రంగ అభివృద్ధికి దోహదం

తెలంగాణ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్, స్టాటిస్టిక్స్ అధికారి సతీశ్

తెలుగు యూనివర్సిటీ, జనవరి 9: పారిశ్రామిక రంగం గణాంకాలను వార్షిక సర్వే ద్వారా నిర్ధారించవచ్చని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ తెలంగాణ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్, స్టాటిస్టిక్స్ అధికారి డి.సతీశ్ అన్నారు. రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీలో ఎన్ఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో కలెక్షన్ ఆఫ్ స్టాటిస్టిక్స్(సీఓఎస్)పై మంగళవారం జరిగిన సమావేశంలో పలు సంస్థల ప్రతినిధులతో చర్చించిన సతీశ్ వారి సందేహాలను నివృత్తి చేశారు. వార్షిక సర్వే ద్వారా సంబంధిత యూనిట్ స్వీయ సంకలనం చేయవచ్చన్నారు. ఏఎస్ఐపై హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సంస్థలకు అవగాహన కలిపించే ఉద్దేశంతో సదస్సు జరిగిందని తెలిపారు. పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి సాధించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ శివపార్వతి రెడ్డి, కె.గురుస్వామి, రమేశ్ పాల్గొన్నారు.

స్టాటిస్టిక్స్ సర్వే సదస్సులో పాల్గొన్న అధికారులు

గౌడకంఠమ్ జాతీయ మాస పత్రిక ప్రత్యేక సంచికతోపాటు నూతన సంవత్సర క్యాలెండర్‌ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమాజిగూడలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పత్రిక ఎడిటర్ సిద్ధాగౌడ్, నేమూరి సాయిరామ్‌గౌడ్, రవిగౌడ్, నోముల మనోజ్‌గౌడ్, నోముల సాయికిరణ్‌గౌడ్, సుధీర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

– సిటీబ్యూరో, జనవరి 9 (నమస్తే తెలంగాణ)

కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న బుర్రా వెంకటేశం

కళాశాలలు నాణ్యమైన విద్యను అందించాలి

- రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం

ఉస్మానియాయూనివర్సిటీ, జనవరి 9 : రాష్ట్రంలోని అన్ని కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం సూచించారు. మంచి విద్యను అందించే కళాశాలలను ప్రోత్సహిస్తామని, తప్పు చేసిన కళాశాలలను గుర్తించి, శిక్షిస్తామని హెచ్చరించారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) ఆధ్వర్యంలో మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ తాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్, ప్లానింగ్, డిజైన్, హోటల్ మేనేజ్‌మెంట్ విభాగాలకు చెందిన వెయ్యికి పైగా సాంకేతిక విద్య కళాశాలల డైరెక్టర్లు, చైర్మన్లు, ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుర్ర వెంకటేశం హాజరై ప్రసంగించారు. రానున్న విద్యాసంవత్సరానికి గాను అనుమతులపై పూర్తి వివరణతో కూడిన ప్రజెంటేషన్‌లో ఏఐసీటీఈ వైస్ చైర్మన్ డాక్టర్ అభయ్ జెరే వివరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కేంద్ర విద్యాశాఖకు చెందిన నీట్ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధా చంద్రశేఖర్, ఏఐసీటీఈ సలహాదారు డాక్టర్ రమేశ్ ఉన్నికృష్ణన్, ఎంఎస్‌డీఈ రాష్ట్ర అధికారి ప్రశాంత్ వెలుదండి తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులతో తీవ్రమైన వర్షపాతం

- హెచ్‌సీయూ రీసెర్చ్‌లో వెల్లడి

సిటీబ్యూరో, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : వాతావరణ మార్పుల కారణంగా తీవ్రమైన వర్షపాతం నమోదవుతుందని హెచ్‌సీయూకు చెందిన సెంటర్ ఫర్ ఎర్త్, ఓషియన్ అండ్ అట్మాస్పియరిక్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యయనంలో వెల్లడించారు. ఈ అధ్యయనం పేపర్ జియోఫిజికల్ రీసెర్చ్ లెటర్‌లో ప్రచురితమైనట్లు తెలిపారు. వాతావరణ మార్పుల వల్ల తీవ్రమైన వర్షపాత సంఘటలు, వాటి డైనమిక్ అంశాన్ని కవర్ చేస్తుందని చెప్పారు. అయితే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తీవ్రమైన వర్షపాతం పరిస్థితులు తెలుసుకునే విధంగా హెచ్‌సీయూ ఆధ్వర్యంలో అధ్యయనం జరిపినట్లు తెలిపారు.

లా విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

సిటీబ్యూరో, జనవరి 9 (నమస్తే తెలంగాణ) : మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వద్ద ఇంటర్న్‌షిప్ పొందిన లా విద్యార్థులకు జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ మంగళవారం సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. సోషల్